




# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు











## దాచారం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం

**శెనార్తి మీడియా బెజ్జంకి :**



సద్దుల బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్,గ్రామస్తుడు బైర సంతోష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి టెంపుల్ నుండి చెక్ డ్యామ్ సాగర్ వరకు,ఓల్డ్ స్కూల్ నుండి నల్లాల బావి వరకు జేసీబీ ద్వారా చెట్లు,డోజర్ ద్వారా రోడ్డు ఇరుపక్కల గడ్డి తీసివేశారు.త్రాగు నీరు,కరంట్ స్తంభాలపై వీధి దీపాలు వేయించడం డ్రైనేజి పైన బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులు చేశారు.ఈ సందర్భంగా దాచారం గ్రామపంచాయతీ సిబ్బంది కి గ్రామ ప్రజల ప్రజల తరుపున బైర సంతోష్ ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక



**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

ఇటీవల జనగామ లో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో పట్టణం లోని తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజ్ విద్యార్థి పి మణిదీప్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా డీఐఈఓ కే అంజయ్య తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని సోమవారం ఆయన అభినందించి మాట్లాడారు. పట్టణం లోని మోడల్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మణిదీప్ ఫుట్ బాల్ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారన్నారు. అక్టోబర్ 2 నుండి 12వ తేదీ వరకు శ్రీనగర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు, కాలేజీకి పేరు తీసుకురావాలని కోరారు. కాగా రాష్ట్ర స్థాయి జట్టుకు కోచ్ గా గాలిపెల్లి సురేందర్ వ్యవహరించనున్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మణిదీప్ ను ఒలింపిక్ అసోసియేషన్, ఫుట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి,ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి బాబురావు లు అభినందించారు.

## బెల్లంపల్లిలో సద్దుమణిగిన రావణాసుర వధ వివాదం

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

కొంతకాలంగా బెల్లంపల్లిలో రావణాసుర వద పై జరుగుతున్న వివాదం ఎమ్మెల్యే గడ్డం వినోద్ జోక్యంతో సోమవారం సద్దుమణిగింది. ఎమ్మెల్యే వినోద్ దళిత సంఘాల నాయకులను, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులను పిలిపించి మాట్లాడారు. బెల్లంపల్లిలో శాంతి భద్రతల సమస్యలు ఎత్తకుండా ప్రజల అభిప్రాయం మేరకు రావణాసుర వదను అడ్డుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా సోదర భావంతో రావణాసుర వద కార్యక్రమాన్ని జరుపుకునేలా ఇరువర్గాల నాయకులు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్, చిప్ప మనోహర్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు నగేష్, బాల సంతోష్, దళిత సంఘాల నాయకులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, గో గర్ల శేఖర్, గోమాస రాజం తదితరులు పాల్గొన్నారు.



## బీసీ ఫెడరేషన్‌కి పాలకమండలి ఏర్పాటు చేయాలి

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**



బీసీ ఫెడరేషన్‌కు పాలకమండలి ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు బహిరంగంగా లేఖ రాశామని తెలిపారు. బీసీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించేందుకు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి తరపున విన్నవించామని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించేలా చట్టం తీసుకురావాలన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని చెప్పారు. జనాభా ఆధారిత ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి కాంట్రాక్ట్ పారిశ్రామిక రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని వారు కోరారు. కొత్తగా ఏర్పాటు చేయబడిన కార్పొరేషనులకు చట్టబద్ధత కల్పిస్తూ ఒక్కొక్క కార్పొరేషన్‌కు రూ. రెండు వేల కోట్ల నిధులను మంజూరు చేయాలన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏబీసీడీ గుంపులుగా వర్గీకరించకూడదన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించి రూ. 5 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదన తీసుకురావాలని సూచించారు. సంచార కుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో అనేకంగా ఏర్పడిన సంఘాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా విధివిధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కర్రే లచ్చన్న, బీసీ పోరాట సమితి నాయకులు శాకాపూరి భీమ్సేన్, గజెళ్లి వెంకన్న, వేముల అశోక్, చెలిమెల అంజయ్య, ఆరెంధుల రాజేశం పాల్గొన్నారు.

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



*** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**శెనార్తి మీడియా, హైదరాబాద్/ మంచిర్యాల :**

స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వెలువడిన నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తిగా ఉండాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, రక్షణ ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలలో ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనలను పాటించాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రకటనలు, ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాలని, మీడియా, సామాజిక మాధ్యమాల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతలలో, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు కొందరు జిల్లాల్లో మూడు విడతలుగా, మిగతా జిల్లాల్లో రెండు విడతలుగా జరుగుతాయని వివరించారు. అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, స్ట్రాంగ్ రూమ్ భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవర్తనా నియమావళి అమలు ఖచ్చితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ మాట్లాడుతూ... అక్టోబర్ 23న 9 జెడ్పీటీసీ, 62 ఎంపీటీసీ స్థానాలకు, అక్టోబర్ 27న 7 జెడ్పీటీసీ, 67 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహిస్తామని వివరించారు. మొత్తం జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. అధికారుల శిక్షణ ఇప్పటికే ఇచ్చినట్లు, మళ్లీ ఒక విడత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులతో సమన్వయం కల్పించి అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సీఈఓ గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ

*** ఆదర్శంగా నిలిచిన మండల తహసిల్దార్ సతీష్**

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**



పూలను దేవతగా కొలిచి పూజించే బతుకమ్మ పండుగ పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు మండల తహసిల్దార్ పి సతీష్ కుమార్. తన కూతురు మనస్విని జన్మ దినోత్సవాన్ని పురస్కరించు కొని, సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం రెవెన్యూ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన మహిళలకు చీరలను కానుకగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలను దేవతగా పూజించే, తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ బతుకమ్మ పండుగ, తన కూతురు జన్మదినం రెండు ఒకే రోజు రావడంతో ఆడపడుచులు ఎంతో సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కార్యాలయంకు వచ్చిన మహిళలకు చీరలు అందించడం ఎంతో తృప్తి నిచ్చిందన్నారు. ఈ సందర్భంగా మనస్విని కి పలువురు మహిళలు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద సోమవారం సాయంత్రం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరిశీలించారు. బతుకమ్మ ఆడే మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ , ఏసీబీ రవికుమార్ లకు సూచించారు. బతుకమ్మ గాట్ వద్ద ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ సిబ్బంది, గజ ఈతగాలను అందుబాటులో ఉంచినట్లు వారు ఎమ్మెల్యే వినోద్ కు సూచించారు.

మహిళలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వినోద్ కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మల్లయ్య, స్వామి, మునిమంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

